
సచివాలయం..సేవలకు నిలయం

ఇంటివద్దకే అన్ని సేవలు

పామర్రు: గ్రామ స్వరాజ్య సాధనకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రతి 2 వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. సచివాలయాల్లో 10–12 శాఖల అధికారులను నియమించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు సిద్ధం చేశారు. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చారు. సచివాలయాలు ప్రజలకు సేవా నిలయాలుగా మారాయి.

మండల కేంద్రాలకు వెళ్లకుండానే..

గతంలో రేషన్ కార్డు, ఇంటి స్థలాలు లాంటి ఏ పథకం కావాలన్నా మండల కేంద్రాలకు కాళ్లరిగేలా తిరిగే పరిస్థితి. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామంలోనే అన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయి. సచివాలయంలో ప్రభుత్వానికి సంబంధించిన వందల రకాల సేవలు అందుతున్నాయి. ముఖ్యంగా నవరత్నాలకు సంబంధించిన పింఛన్ పంపిణీ, అందరికీ ఇళ్లు, చేదోడు, చేయూత, మ్యుటేషన్, ఇళ్లు, భూముల రీసర్వే, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, సీఎం కిసాన్, రిజిస్ట్రేషన్లు, ఇలా అనేక సేవలు అందిస్తున్నారు.





పామర్రు-1 గ్రామ సచివాలయం

ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నా..



సచివాలయం ద్వారా మా గ్రామంలోనే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకున్నా. కౌలు వ్యవసాయంతోపాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తా. ఈ ప్రభుత్వంతో ముందుగా పింఛన్ మంజూరైంది. దీంతో కొంత మేరకు ఉపశమనం కలిగింది. తర్వాత భార్యకు వైఎస్సార్ ఆసరా మూడేళ్లగా రూ.30 వేలు వచ్చింది. దీంతో తమ జీవనం ఇబ్బంది లేకుండా గడిచిపోతోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి వచ్చిన దాఖలాలు లేవు.

–యూ సత్యనారాయణ, వ్యవసాయ కూలి, జమీదగ్గుమిల్లి

ఉన్న ఊర్లోనే ఎరువులు..



విత్తనాలు, ఎరువులు పురుగు మందులు ఏదీ కొనాలన్నా మండల కేంద్రమైన పామర్రు వెళ్లి కొనుగోలు చేయాల్సి వచ్చేది. జగనన్న సీఎం అయ్యాక విత్తనాలు, ఎరువులు, మందులు అన్ని దగ్గరలోని ఎలకుర్రు సచివాలయం వద్ద అందిస్తున్నారు. దీనితో వ్యయ ప్రయాసలు తగ్గాయి. వ్యవసాయానికి సంబంధించి సచివాలయాల ద్వారా కుటుంబ సభ్యుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ప్యామిలీ మెంబరు సర్టిఫికెట్లను సత్వరమే పొందాను.

–కె.నాగరాజు, కౌలు రైతు, ప్రాకర్ల

ఉత్సాహంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుక

దివ్యాంగులకు బడ్డీ కొట్లు బహూకరణ

కైకలూరు: స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) జన్మదిన వేడుక ఉత్సాహంగా అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య ఆదివారం జరిగింది. పలు దేవాలయాల్లో ఆయన పూజలు చేశారు. అనంతరం రైల్వేస్టేషన్ సమీపంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమారులు వినయ్, శ్యామ్‌ల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ విచ్చేసి ఎమ్మెల్యే డీఎన్నార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు డీఎన్నార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారయణ, జెడ్పీటీసీ సభ్యులు కురేళ్ళ బేబీ, ఈడే వెంకటేశ్వరమ్మ, ముంగర విజయనిర్మల, బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, గంటా సంధ్య, కైకలూరు, కలిదిండి ఏఎంసీ చైర్మన్లు దండే పుష్పలత, అయినాల బ్రహ్మాజీరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భత్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, తిరుమాని రమేష్, మోట్రూ ఏసుబాబు, వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, రాచూరి రాధా, కుశంపూడి కనకదుర్గారాణి, ఆదివిష్ణు, నాయకులు చేబోయిన వీర్రాజు, చెరుకువాడ బలరామరాజు, ముంగర నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్‌లు దానం మేరీ నవరత్నకుమారి, మసిముక్కు మారుతీప్రసన్న, జయమంగళ కాసులు, అల్లూరి మంగారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పీఏసీఎస్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, వందలాది మంది అభిమానులు పాల్గొన్నారు.


కైకలూరులో ఎమ్మెల్యే డీఎన్నార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ, అభిమానులు


ఆటపాకలో దివ్యాంగుడికి బడ్డీ కొట్టు అందించి స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

దివ్యాంగులకు బడ్డీ కొట్ల పంపిణీ..

ఎమ్మెల్యే డీఎన్నార్ పుట్టినరోజు సందర్భంగా ఆటపాక గ్రామానికి చెందిన కన్నా రమేష్, కన్నాబాబులు గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగ సోదరులకు బడ్డీ కొట్లను ఎమ్మెల్యే డీఎన్నార్ అందించారు. దాతలను అభినందించారు. ఎంపీపీ, తలారి జాన్ విల్సన్, తమ్మిశెట్టి కొండా, కూనవరపు సతీష్, మదన్, విజయ్, వడ్లాని సుబ్బారావు, చొప్పాల రాము, గుమ్మా వెంకన్న, సింగంశెట్టి రాము, చిల్లిముంత శ్యామలరావు, వేల్పూరి గోపి, పానేం కిరణ్, బందా నారాయణ, నిమ్మల సాయి, పంజా నాగు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పాట కచేరి

గుడివాడ టౌన్: స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం సినీపాటల కచేరి నిర్వహించారు. శ్రీలక్ష్మీ గానామృతం బృందం నిర్వహించబడిన ఈ పాటల కచేరి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన పలువురు గాయకులు పాల్గొన్నారు. ఘంటసాల తరం నుంచి నేటి తరం వరకు పాడిన భక్తి, యువళ గీతాలు గానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సమాఖ్య పట్టణ అధ్యక్షుడు విన్నకోట బుజ్జి, ఆర్గనైజర్ వెంకట లక్ష్మి, సతీష్, పలువురు గాయకులు పాల్గొన్నారు.


కచేరి నిర్వహిస్తున్న కళాకారులు

క్లుప్తంగా

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక



గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ గుడ్లవల్లేరు నూతన కార్యవర్గాన్ని ఆ సభ్యులు ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా బొర్రా నాగేశ్వరరావు, కార్యదర్శిగా చలసాని శ్రీధర్, కోశాధికారిగా మెరుగు పెరుమాళ్లను ఎన్నుకున్నట్లు గత చైర్మన్ శింగంశెట్టి ఆదినారాయణ ఆదివారం తెలిపారు. నూతన కార్యవర్గాన్ని లయన్స్ ప్రతినిధులు కొసరాజు బాపయ్య చౌదరి, వై.పి.సి. ప్రసాద్, పాట్లూరి రవి, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు తదితరులు అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత



కురుమద్దాలి(పామర్రు): మండలంలోని కురుమద్దాలి గ్రామానికి చెందిన కాటే భాగ్యం (64) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోట్రు విజయ భారతి, పార్టీ నాయకులు బుజ్జి, ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వేళంగిణి యాత్రకు ప్రత్యేక బస్

గుడివాడ టౌన్: క్రైస్తవులకు అత్యంత పవిత్ర స్థలమైన వేళంగిణి మాత పుణ్య క్షేత్రానికి ప్రత్యేక బస్ నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రాజేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు సూపర్‌లగ్జరీ బస్ బయలుదేరి 15వ తేదీ ఉదయం నాగపట్నం చేరుకుంటుందన్నారు. ప్రార్థనల అనంతరం బయలుదేరి 16వ తేదీ ఉదయం సెయింట్ థామస్ మౌంట్, మెరీనా బీచ్ ఇతర ప్రదేశాలు సందర్శించిన అనంతరం 17వ తేదీ ఉదయం గుడివాడకు చేరుకుంటుంది. టికెట్ ధర రూ. 3,600గా నిర్ణయించామన్నారు. వివరాలకు 99592 25464, 73829 03299 లను సంప్రదించాలని కోరారు.

నాగిరెడ్డి లేని లోటు పార్టీకి తీరనిది

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: వైఎస్సార్ సీపీ అభ్యున్నతికి బొమ్మారెడ్డి నాగిరెడ్డి చేసిన కృషి అభినందనీయమని, ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక బొమ్మారెడ్డి సీతారెడ్డి కల్యాణ మండపంలో బొమ్మారెడ్డి నాగిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాగిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, మృతుని కుటుంబ సభ్యులు బొమ్మారెడ్డి రాజశేఖరరెడ్డి, బొమ్మారెడ్డి రవిశంకర్‌రెడ్డి, బొమ్మారెడ్డి అమరనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, బి. అప్పిరెడ్డి, బి.కృష్ణారెడ్డి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, నవుడు సింహాచలం, ఎం.సత్తిరెడ్డి, ఎన్.సాంబిరెడ్డి, బి. మధురెడ్డి పాల్గొన్నారు.

ఏటీవో మృతికి నివాళి..

స్థానిక సాయి నగర్‌లో నివాసం ఉంటున్న విశ్రాంత అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు (75) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం మృతి చెందారు. శ్రీనివాసరావు పార్థీవ దేహాన్ని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సందర్శించి పుష్పమాల వేసినివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కొక్కిలి గడ్డ శ్రీధర్, ఏ శ్రీనివాసరావు, బి.అప్పిరెడ్డి పాల్గొన్నారు.


పామర్రులో నాగిరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నేడు జగనన్న సురక్ష

పామర్రు: మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామ సచివాలయం వద్ద సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పామర్రు ఎంపీడీవో వై.రామకృష్ణ ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 9.30 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మండల స్థాయి అధికారులు అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొనాలని కోరారు.

నిబద్ధత కలిగిన నేత బాబ్జీ


కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా వెంకట రమణ (బాబ్జీ) 55వ జయంతి సందర్భంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్‌లో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ప్రారంభించారు. తొలుత బాబ్జీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని పరిశీలించి, కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడు బాబ్జీ అన్నారు. మాటకు కట్టుబడి సమస్యలపై వెంటనే స్పందించే గొప్ప గుణం బాబ్జీదన్నారు. అంత గొప్ప వ్యక్తి, నాకు అత్యంత సన్నిహితుడు అయిన బాబ్జీ మృతి దురదృష్టకరమన్నారు. ఆ భగవంతుని దయ, ఆదరణ ఆయన కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బాబ్జీ కుమార్తె అడపా శ్రావణి, అభిమానులు దుక్కిపాటి శశిభూషణ్, అలంకార్ శేఖర్, పంచకర్ల వెంకట్, తోట శివాజీ, పాలేటి చంటి, అద్దేపల్లి పురుషోత్తం, అడపా జగదీష్ (పండు) తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అడపా బాబ్జీ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ఆధ్వర్యంలో బాబ్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు చింతల భాస్కరరావు, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు కె.ఆంజనేయ ప్రసాదు, దుడ్డు చిన్నా, రేమల్లి నీలాకాంత్, వెంపటి సైమన్, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా గంగానమ్మ బోనాల జాతర

మోపర్రు(పెదపారుపూడి): మండలంలోని మోపర్రు గ్రామంలో గంగానమ్మ తల్లి బోనాల జాతర వైభంగా నిర్వహించారు. ఉదయం నుంచి గంగానమ్మతల్లి ప్రత్యేక జలాభిషేకాలు పూజలు చేశారు. ఆలయ నిర్మాణ దాత సీతాంరాజు రామారావు, సక్కు భాయి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు తలపై బోనాలు పెట్టుకుని వచ్చి అమ్మవారి జాతర పాల్గొన్నారు. సుమారు 200 మంది మహిళలు బోనాలతో ఊరు మొత్తంగా తిరిగారు. పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎల్. లక్ష్మీనారయణశర్మ విశేష పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ జాపల్లి రాజేశ్వరీ బోనాల జాతరలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బోయిన శివయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు జాపల్లి వెంకటరావు, జాపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మోపర్రు గ్రామంలో బోనాలతో మహిళలు

జీవామృతం తయారీపై అవగాహన

మండవల్లి: మండలంలోని కొర్లపాడు గ్రామంలో ఆదివారం జీవామృతం తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసీఆర్‌పీ సీహెచ్‌వీ రామారావు, నాగవిజయ, నాగమణి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్‌లకు జీవామృతం వల్ల ఎంతో ఉపయోగకరం అన్నారు. మొక్కలు ఏపుగా పెరిగి గార్డెన్ సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. అధిక దిగుబడుల సాధించే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. రైతులు పాల్గొన్నారు.


జీవామృతం తయారీ విధానాన్ని వివరిస్తున్న సిబ్బంది


కోరుకొల్లులో చేప బెల్లం ద్రావణంపై అవగాహన కల్పిస్తున్న సీఆర్పీ గౌతమ్‌కుమార్

మండలంలోని పెరికెగూడెం గ్రామంలో గ్రోత్ ప్రమోటర్ తయారీపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆదివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులకు చేప బెల్లం ద్రావణం తయారీ విధానం, ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి నాగవిజయ, శ్రీదేవి, ఉషారాణి, రైతులు పాల్గొన్నారు.

చేప, బెల్లం ద్రావణం ఎంతో మేలు

కైకలూరు: పంట సాగులో చేప బెల్లం ద్రావణం ఎంతో మేలు చేస్తుందని ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ గౌతమ్ కుమార్ చెప్పారు. కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామంలో డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజరు ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా చేప బెల్లం ద్రావణం (గ్రోత్ ప్రమోటర్)పై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గౌతంకుమార్ మాట్లాడుతూ ఎకరాకు బెల్లం కిలో, చేప వ్యర్థాలు కిలో (ఎముకలు, మొప్పలు, చర్మం) కుండలో నిల్వ చేసుకోవాలన్నారు. 10 రోజుల పాటు రోజూ కర్రతో కలియతిప్పాలి. తర్వాత వడపోసి దానికి 100 లీటర్ల నీటికి 250 మిల్లీ లీటర్ల చేప బెల్లం ద్రావణం కలిపి, ఎకరం పొలంలో పంట, పొలంపై పిచికారీ చేయాలి. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్ నారాయణ, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ నజీర్‌ఖాన్, రికార్డు అసిస్టెంటు దేవీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


1987-88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

గుడివాడ టౌన్: స్థానిక టౌన్ హైస్కూల్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉల్లాసంగా..ఉత్సాహంగా జరిగింది. 1987–88వ సంవత్సరం 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు 30 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. ఆనాడు తమకు విద్యనేర్పిన గురువులను సత్కరించారు.

చెరువు తవ్వకంపై వివరాల సేకరణ

మండవల్లి: మండవల్లి మండలంలోని కానుకొల్లు గ్రామంలో మానవ హక్కుల వేదిక నాయకులు ఆదివారం పర్యటించారు. గ్రామంలోని 74, 75 సర్వే నంబరులో 9 ఎకరాలలో మాజీ సర్పంచ్ పుట్టి సత్యనారాయణ ఆక్వా చెరువు తవ్వకం విషయంపై పలువురు అభ్యంతరాలు తెలపడంతో వేదిక ఏపీ ప్రధాన కార్యదర్శి వై.రాజేష్, రాష్ట్ర కార్యదర్శి జి.రోహిత్ తదితరులు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్వా చెరువును డీఎల్‌సీ తక్షణమే ఆపివేయాలని, బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయాలని కోరారు. రైతు పుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఏడు ఎకరాలకు అనుమతులు ఉన్నాయని, ఇంకొక రెండు ఎకరాల అనుమతులకై దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

అమ్మకు ఆషాఢ సారె



కైకలూరు: ఆషాఢ మాసం సందర్భంగా కై కలూరు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మహిళలు అందించిన ఆషాఢ సారె పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదివారం పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా శ్యామలాంబ, మీసాల వెంకన్నస్వామి దేవాలయాలను సందర్శించారు. కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చొప్పెర్ల మురళీకృష్ణ, వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ బొప్పన శివకుమార్, శ్యామలాంబ దేవస్థానం ఈవో వీఎన్‌కే శేఖర్, కొప్పర్తి గోపాలకృష్ణమూర్తి, సమయంతుల వెంకట శివబసవరాజు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో లడ్డు వేలం నిర్వహించారు. రూ.16,205కు గూడూరు శివరామకృష్ణ (బాబీ) దక్కించుకున్నారు.

గ్రామపంచాయితీ కార్యాలయము, కైకలూరు

వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 55 / 2023, తేది: 8-7-2023

ఏలూరు జిల్లా కైకలూరు మండలం, కైకలూరు గ్రామపంచాయితీ ఏరియాలో కలిదిండి రోడ్ నందు భువానమ్మ చెరువు గట్టుపై గల 32 షాపులు మరియు పెద్ద మసీదు వద్ద వెనుక వైపుగల 4 షాపులు పాట ఖాయపరచిన తేది నుండి ది:30-6-2026వ తేదీ వరకు మరియు రక్షిత మంచినీటి సరఫరా పథకపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అయిన రాజీవ్ జలాశయం పాత మరియు కొత్త చెరువులు, భువానమ్మ చెరువులలో చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు శ్రీ డివిజనల్ పంచాయితీ అధికారి, ఏలూరు వారి ఉత్తర్వులు ఆర్.సి.నెం: (1) 765/2023A1(పం). Dt:3-7-2023 (2) 764/2023A1(పం). Dt:3-7-2023 ఉత్తర్వులకు లోబడి మరియు ది:28-6-2023వ తేదీ నాటి గ్రామపంచాయితీ సాధారణ సమావేశపు తీర్మానం నెం:63, 73 లకు మరియు గ్రామపంచాయితీ వారి షరతులకు లోబడి షాపులను లీజుకు ఇచ్చుటకు, మంచినీటి చెరువులలో చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు కైకలూరు గ్రామపంచాయితీ కార్యాలయము వద్ద ది:12-07-2023వ తేది బుధవారం ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 4-00 గంటల నుండి అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లను ఓపెన్ చేయబడును. కావున యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా షాపులను లీజుకు తీసుకొను వారు, మంచినీటి చెరువులలో చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు టెండర్లు దాఖలు చేయు వారు ముందుగా ఈదిగువనుదహరించిన ప్రకారం గ్రామపంచాయితీ కార్యాలయము నందు ధరావత్తు చెల్లించి టెండర్ షెడ్యూల్ పొంది ది:12-7-2023 తేది నాటి టెండర్ల నందు పాల్గొనవలసినదిగా తెలియజేయటమైనది. టెండర్ షెడ్యూలు ది:10-7-2023 తేది నుండి ది:12-7-2023 వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటల లోపు గ్రామపంచాయితీ కార్యాలయము నందు టెండర్ ధరావత్తు చెల్లించుకొని ఇవ్వబడును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయితీ కార్యాలయము పని వేళల యందు సంప్రదించవలసినదిగా తెలియపరచడమైనది.

వ.	వేలంపాట వివరములు	వేలంపాట కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1	కైకలూరు గ్రామపంచాయితీ ఏరియాలో పెద్ద మసీదు వద్ద వెనుక వైపుగల 4 షాపులు	పాట ఖాయపరచిన తేది నుండి 30-06-2026 వరకు	షాపు ఒక్కింటికి రూ:30,000/-లు చొప్పున
2	కైకలూరు గ్రామపంచాయితీ ఏరియాలో కలిదిండిరోడ్ నందు భువానమ్మ చెరువు గట్టుపై గల 32 షాపులు	పాట ఖాయపరచిన తేది నుండి 30-06-2026 వరకు	షాపు ఒక్కింటికి రూ:30,000/-లు చొప్పున
3	రాజీవ్ జలాశయం పాత చెరువులో చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు	వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు	చెరువు ఒక్కింటికి రూ:1,00,000/-లు చొప్పున
4	రాజీవ్ జలాశయం కొత్త చెరువులో చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు	వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు	చెరువు ఒక్కింటికి రూ:1,00,000/-లు చొప్పున
5	భువానమ్మ చెరువులో చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు	వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు	చెరువు ఒక్కింటికి రూ:1,00,000/-లు చొప్పున

షరతులు:-
1. టెండర్లను గ్రామపంచాయితీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును.
2. టెండర్లలో పాల్గొనువారు గ్రామపంచాయితీ వారికి ఏవిధమైన బకాయిలు వుండరాదు. వున్న యెడల టెండర్ల నందు పాల్గొనుటకు అనర్హులు. మరియు గతమందు గ్రామపంచాయితీ వారికి ఏవిధమైన బకాయిలు వున్న వారిని గాని వారి వారసులను గాని వ్యాపార భాగస్వాములుగా కాని, పర్యాయిగా గాని చేర్చుకొని సదరు షాపులు యందు వ్యాపారము చేయుటకు అనర్హులు. అట్లు చేసిన యెడల వారి టెండరును రద్దుపరచి తిరిగి పాట పెట్టబడును.
3. టెండర్లను ఖాయపరచుటకుగాని తిరిగి వాయిదా వేయుటకుగాని పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.
4. షాపుల వారీగా దాఖలు కాబడిన టెండర్ల యందు మొదటి అత్యధిక రేటు గల మూడు టెండర్లకు ప్రాధాన్యత కల్పించబడును. అనగా అత్యధిక రేటుతో దాఖలు కాబడిన మొదటి టెండరునకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. సదరు టెండరుదారు లీజు ఖాయపరచిన వెంటనే సదరు షాపుల యొక్క సంవత్సరపు లీజు వెంటనే చెల్లించి సదరు షాపు యొక్క లీజు హక్కును పొందవలెను. అట్లు సంవత్సరపు అద్దె చెల్లించని యెడల సదరు మొదటి టెండరుదారు గ్రామపంచాయితీ వారికి చెల్లించిన టెండర్ ధరావత్తును గ్రామపంచాయితీ నిధులకు జమచేసుకొని సదరు టెండరును రద్దు పరచబడును తరువాత 2వ అత్యధిక రేటు టెండరుదారునకు ప్రాధాన్యత ఇవ్వబడును. 2వ టెండరుదారు కూడా సంవత్సరపు లీజు చెల్లించని యెడల 2వ టెండరుదారు ధరావత్తును కూడా గ్రామపంచాయితీ నిధులకు జమచేసుకొని టెండర్ రద్దుపరచి 3వ అత్యధిక టెండరుదారు ధరావత్తును కూడా గ్రామపంచాయితీ నిధులకు జమచేసుకొనుటకు ధరావత్తును కూడా గ్రామపంచాయితీ నిధులకు జమచేసుకొని టెండర్ రద్దుపరచి 3వ అత్యధిక రేటు టెండరుదారునకు ప్రాధాన్యత ఇవ్వబడును. 3వ టెండరుదారు కూడా సంవత్సరపు లీజు చెల్లించని యెడల 3వ టెండరుదారు యొక్క ధరావత్తును కూడా గ్రామపంచాయితీ నిధులకు జమచేసుకొని టెండర్ రద్దుపరచి సదరు షాపులకు తిరిగి బహిరంగ వేలంపాట నిర్వహించుట ద్వారా లీజుకు ఇవ్వబడును.
5. లీజుదారు షాపుల యందు గ్రామప్రజలకు ఇబ్బంది కలిగించే వ్యాపారములను, దుర్వాసన వచ్చే వ్యాపారములను, మద్యం విక్రయించుట, మోటారు వెహికల్స్ వారు సర్వీసింగ్ చేయుట మున్నగు వ్యాపారములు షాపులలో చేయరాదు. లీజుదారు షాపుల యందు చేయు వ్యాపార వివరములు లిఖితపూర్వకము వ్రాసి ఇవ్వవలెను.
6. లీజుదారు లీజు మొత్తము పై 0.5% రిజిస్ట్రేషన్ ఫీజు మరియు 5% స్టాంపు డ్యూటీ టెండరు ఖాయపరచిన తేదీనే చెల్లించవలయును.
7. లీజుదారు తన లీజు కాలము పూర్తి అగు వరకు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం 1994 నందలి నిబంధనలు మేరకు ప్రభుత్వము వారిచే జారీ చేయబడు ఉత్తర్వులు మేరకు ఈ మేరకు ప్రభుత్వము వారిచే జారీ చేయబడు ఉత్తర్వులు మేరకు ఈ గ్రామపంచాయితీ వారిచే జారీ చేయు ఆదేశములకు పూర్తి బద్ధులై వుండవలయును.
8. హెచ్చు టెండర్ పై టెండరు పెట్టుకొను వారు టెండర్ ఖాయపరచిన 24 గంటలలోపుగా కొట్టివేయబడిన హెచ్చు టెండర్ మొత్తము మరియు 25% శాతము అధిక మొత్తము కలిపి ధరావత్తుగా చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరు దాఖలు చేసిన యెడల టెండరుదారునకు మరియు హెచ్చు టెండరుదారునికి మధ్య తిరిగి వేలంపాట నిర్వహించబడును.
9. లీజు కాలమందు గ్రామపంచాయితీలో ప్రైవేటు రాజకీయముల వలన గాని ప్రకృతి వైపరీత్యముల వలన గాని మరి ఏ ఇతర కారణముల వలన గాని కలుగు కష్ట నష్టములకు లీజుదారేమరి ఏ ఇతర కారణముల వలన గాని కలుగు కష్ట నష్టములకు లీజుదారే పూర్తి బాధ్యులు.
10. టెండర్ ధరావత్తు చెల్లించి షెడ్యూలు పొందిన వారు సీల్డ్ టెండర్ తప్పక దాఖలు చేయవలెను. అట్లు దాఖలు చేయని యెడల వారి యొక్క టెండర్ ధరావత్తును గ్రామపంచాయితీ నిధులకు జమ చేయబడును. ఏవిధమైన తిరిగి చెల్లింపులు చేయబడవు.
11. టెండర్ ఖాయపరచిన వెంటనే హెచ్చు టెండరు రేటునకు సమానమైన విలువనకు సమానముగా పూచీకత్తు ధృవపత్రము సమర్పించవలెను.
12. రక్షిత మంచినీటి సరఫరా చెరువుల యందు చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు హెచ్చు టెండరు ఖాయపరచిన వెంటనే పాట మొత్తము చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల మీ యొక్క టెండరును రద్దుపరచి మీ యొక్క టెండర్ ధరావత్తును గ్రామపంచాయితీ నిధులకు జమ చేసుకొని తిరిగి వేలంపాట నిర్వహించబడును.
13. రక్షిత మంచినీటి సరఫరా చెరువుల యందు చేపలు వృద్ధి వృన్నట్లు పట్టుకొనుటకు గ్రామపంచాయితీ వారు కేటాయించిన తేదిల యందు మాత్రమే గ్రామ పంచాయితీ వారి షరతులకు లోబడి పట్టుకొనవలయును.

సం/- జి. శివన్నారాయణ, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, కైకలూరు
సం/- దానం మేరీ నవరత్న కుమారి, సర్పంచ్, గ్రామ పంచాయితీ, కైకలూరు

ఇండియన్ బ్యాంక్ గుడివాడ బ్రాంచి : గుడివాడ, కృష్ణా జిల్లా

స్వాధీనత ప్రకటన (రూలు-8(1) స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు 1) శ్రీ ఎ.ఎల్. రామచంద్ర (ఋణగ్రహీత & తనఖాదారు),** తండ్రి : సూర్యనారాయణ, 230, టి ఎస్టేట్ కాంపౌండ్, రేస్ కోర్స్, కోయంబత్తూరు – 641018. 2) శ్రీమతి ఎ. శశికళ (సహ ఋణగ్రహీత), భర్త : సూర్యనారాయణ, 230, టి ఎస్టేట్ కాంపౌండ్, రేస్ కోర్స్, కోయంబత్తూరు – 641018. ఇంటి చిరునామా : డి.నెం. 1-10, ఆర్.ఎస్.నెం. 37, సిద్ధాంతం గ్రామం, గుడివాడ మండలం – 521301. 3) శ్రీమతి జయంతి రామ చంద్ర (హామీదారు), భర్త : ఎ.ఎల్. రామచంద్ర, 230, టి ఎస్టేట్ కాంపౌండ్, రేస్ కోర్స్, కోయంబత్తూరు – 641018. వారికి చెందిన హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 7021565591 కింద మా గుడివాడ బ్రాంచికి చెల్లించవలసిన బకాయి సొమ్ము మొత్తం రూ. **19,98,538/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు ది. 20-03-2022 నుండి తరువాతి వడ్డీ ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది. **20-03-2022**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని ది. **04-07-2023**న స్వాధీనత తీసుకోవడమైనది. ఋణగ్రహీతలు / హామీదారులు / ప్రత్యేకంగా బారినపడ్డ వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి సొమ్ము ది. 03-07-2023 నాటికి మొత్తం రూ. **20,60,957/–** (అక్షరాల ఇరవై లక్షల అరవై వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు ది. 04-07-2023 నుండి తరువాతి వడ్డీ ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్, గుడివాడ బ్రాంచి వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ : తనఖా పెట్టబడిన ఆస్తులు : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్.ఎస్.నెం. 37, డోర్ నెం. 1/10 లోని 1322.60 చ.గ.ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్. హద్దులు : తూర్పు : పంచాయితీ బజారు, దక్షిణం : ఎ. శశికళ గారి స్థలము, పడమర : పంచాయితీ బజారు, ఉత్తరం : పంచాయితీ బజారు

తేది : 04-07-2023
ప్రదేశం : గుడివాడ

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్